సంధ్య వెన్నెలతోడ.... చిత్రం—సి. హెచ్. ఎమ్. కృష్ణారావు (అనకాపల్లి)

సీతాకోక చిలుక వెళ్ళి దేవకాంచనం కొమ్మలమధ్య సాలెగూడులో ఇరుక్కుంది. విడిపించేలోగా తుర్రుమంది. పద్మావతి గుండె నిబ్బరపడింది. కాని, భర్తమాట ఏమిటో ?

మామిడి మొక్క చివరకొమ్మ విరగబూసింది.

కొత్త పెళ్లికూతురు సిగ్గుచూపుల్లా పందిరి సందుల్లోంచి తొంగితొంగి చూస్తున్నాయి మల్లె మొగ్గలు.

ఉసిరిచెట్టు కొమ్మ వంగలలో గుంపులు గుంపులుగా వెలువడ్డాయి పిందెలు.

మొగ్గ విడవడానికి సంకోచిస్తున్నది, నిటారుగా సాగిన గులాబీ రెమ్మ.

విరగబూసిన వేపచెట్టు మీంచి వాసనలు మత్తుగా కదులుతున్నాయి.

చెరువు గట్టుమీది రావిచెట్టు ఆకులన్నీ రాల్చి మోడులా నిలబడ్డా, చివరల చివురు తొడిగి ఎర్రగా ప్రకాశిస్తున్నది, సాయం సంధ్యాకాంతులతో సరసాలాడుతూ.

దూరంగా యెక్కడో కాకి కూత ఆగి ఆగి 'కావ్‌కావ్' మని వినిపిస్తున్నది.

కోకిల కూత ఆడపాతడపా సాగుతున్నది.

"గాలి స్తంభించి పోయింది." అన్నాడు రామారావు, చదువుతూన్న పుస్తకం పడక కుర్చీలో పడేసివేస్తూ.

"ఫాల్గుణం వెళ్ళకుండానే యెండలు మండుతున్నాయి. ఇంక గ్రీష్మంవచ్చి రోహిణీకార్తి కూడా ప్రవేశిస్తే..." అంది, కాకర పాదుకు నీళ్ళు పోస్తున్న పద్మావతి.

"ఇంకొంచెం చల్లబడ్డాక పొయ్యవచ్చు కదూ చెట్లకు నీళ్ళు? మన్వసలే సుకుమారివి. ఎంత చెమట పట్టిందో చూశావా?" అన్నాడు మల్లెపందిరి దగ్గరకు చేరి ఆకు దూస్తూ.

"మీరుమాత్రం ఊరికే కూర్చున్నారా?" అంది, ముక్కు చివరకు చేరిన చెమట తర్జనితో తుడుచుకుంటూ.

"కోడలికి బుద్ధి చెప్పి అత్తగారు గడ్డి..."

"అలా నే వనలేదు. రేపు మా నాన్న వస్తారనుకుంటూ" అంది, కూజా దించి చంకలో యిరికించి వేపచెట్టు నీడలో నిలబడుతూ.

"ఏం?"

"అంటే?"

"ఆహా.. ఎందుకు వస్తున్నారూ అని?",

"అలాగా..." అని సాగ దీసి, వయ్యారంగా తలతిప్పి, "కన్నకూతుర్ని చూసుకుందామని వస్తున్నారు" అంది.

"అల్లుడు యేం హింస పెడుతున్నాడో అని.."

"మిమ్మల్ని అనుకున్నవాళ్ళకు కళ్ళు పోతాయి" అని, బిందె కిందపెట్టి మదురు ఒడుచుకుని "బొట్టు, చెరిగిందా?" అని అడిగింది.

"లేదు" అన్నాడు, తలతిప్పి చూడకుండానే.

"అబ్బా..ఇటు చూసి చెపుదురూ..."గారంగా అంది.

"లేదు. వైష్ణవుల అమ్మాయిలా ఉన్నావు."

"పాన్లైండి.. మీరు వీర శైవులు కదా!"

"నేను అద్వైతిని .."

"నేను మీలో సగాన్ని."

"భేష్..నువ్వు 'లిని' నేను 'అద్వై'అంతేనా?"

"హమ్మా ! ఏం షోకుగా విరిచారూ.. అరదు లోనూ గురుత్వం తమరే వహించారు."

"పోనీ నువ్వు 'అని' నేను 'ద్వైతి'... బావుంది కదూ".

"చాల్లెండి!" అని బిందె బోర్లించి కూర్చుని, గాజులు సరిజేసుకోసాగింది.

"కదలకుండా అలానే కూర్చో...ఒక్క ఫోటో తీసి 'నీలాటి రేవులో నీరజాక్షి' అని పత్రికకు పంపితే.."

"చాలు చాలు... ఇంక నా ఫోటో కూడా పత్రికలకు ఎక్కిద్దురు గాని" అని లేచేసింది.

"నీ ఫోటో కాకపోతే వీధిన పోయే విరిబోణుల బొమ్మలు తీస్తే వీపు చిట్ల గొడతారు" అని, వెళ్ళి కుర్చీలో వాలాడు.

"హమ్మయ్య" అని కుర్చీవార మడతమంచం మీద వాలింది, పద్మావతి.

"నువ్వు లోపాముద్ర కథ చదివావు కదూ?"

"నాకు అగస్త్యుడు వచ్చాడు."

"ఆయనే పెళ్ళి చేసుకోవలసింది."

"ఏవి టా మాటలూ?"

"ఏమున్నదీ, వచ్చినవాణ్ణి చేసుకోవటం తప్పా?"

"చాల్లెద్దురూ..."

"అంటే ఒకటిలే..లోపాముద్ర కోరిన కోరిక లన్నీ తీర్చి, ఆమె ముద్దు ముచ్చట్లు చెల్లించాడు కనక ఆయన నీకు నచ్చాడు. పెళ్ళాం చెప్పిన మాట వినేవాడు ఆడవాళ్ళకు నచ్చడం అసహజం కాదు."

"నాకు అంతగా తెలీదు" అని పక్కకు ఒత్తిగిలింది.

ఎగిరి వచ్చి మామిడి కొమ్మమీద వాలి కోకిల ఒక్క కూత విసిరింది.

"ఆవిడ చెప్పినట్లు అగస్త్యుడు వినకపోతే..."

"వినకపోతే ఏముందీ? వలుగురి నోళ్ళలోనూ పడేది ఆ సంసారం..."

"అలాగా ... పోలుగా జరత్కారు డిలా వదిలేసి పోయేవాడు."

"హమ్మబాబోయ్! ఆయన కథ నాకు చెప్పకండి. అంతకాలం అడుగులకు మడుగులొత్తి సేవ చేసిందా.. పైగా చూలాలుకూడా అయింది. ఆరోజుల్లో ఆ అమ్మాయిని విడిచిపెట్టేస్తాడా?"

ఆమె కన్నులు చెమ్మగిల్లాయి.

"వయం కాదూ.. ఆయన మంచివాడు కనక శపించకుండా వదిలిపెట్టాడు, బంగారం వంటి కొడుకు నిచ్చి."

"అంతా దైవానుగ్రహం".

"ఓసి నీయిల్లు బంగారంగానూ! ఎంతమాట వదిలేశావే?"

"ఏదో అన్నాను కానీ.. నాకు ఆయన కథ చెప్పకండి" అని వెనుదిరుగుతూ, "ల వినసక్రయిలా పడేస్తారా?" అంది,

"కాస్సేపు వినరనా?"

"మీ చేతికి దగ్గరగా ఉందికదా అని అడిగాను. నేనే తీసుకొంటా లెండి" అని లేవబోయినట్లు అభినయించింది.

అతను అందిస్తూ "మీ నాన్న వస్తారన్నా వేమిటీ?" అన్నాడు.

"చెప్పుకోవాలి."

మధురస్మృతి

చిత్రం—'మధు' (విజయనగరం)

"తండ్రి కూతుళ్ళ మధ్య రాచకార్యాలు మాకేం తెలుస్తాయో!"

"ఆవే తక్కువయా యింక."

"ఔను కానీ... ఆరవుతున్నా యింకా టపారాలేదేం?"

"అయ్యో.. నామతీ! ఇందాకా మీరు చదువుతుండగానే వచ్చాయి. తెస్తా ఉండండి" అని లోపలకు వెళ్ళి ఉత్తరాలు తెచ్చి అందించింది.

"ఈ కవర్లు చింపలేదా?"

"ఏదో పనిలో ఉండి.. అయినా మీకు వచ్చే ఉత్తరాలు నేను చదవడం దేనికి? చదివినా అర్థమవుతాయా?"

"అలా అన్నావు బావుంది. అంతేకాని నీకు తెలియని రహస్యాలు నాకేమి ఉంటాయే?" అని కవరు చించాడు.

"ఏ ముంటాయో, ఏమో—కాలేజీ చదువులు చదివినవారికి?" అని చిన్న నవ్వు నవ్వింది.

ఆమె బుగ్గలు సొట్టలు పడ్డాయి. చుబుకం రెండుగా చీలింది. అతను ఉత్తరంలోనికి నిశితంగా చూస్తున్నాడు. చెరువు గట్టుమీది జమ్మిచెట్టుమీది గుడ్లగూబ అరిచింది.

పద్మావతి ఉలిక్కిపడి...

"ఛి...ఛీ..." అంది.

"ఛి...ఛీ..అనకు. అది వాళ్ళ తప్పుకాదు. నాన్నగారు అప్పుచేశారు. అది తీర్చాలి కదా!" అన్నాడు ఉత్తరం ఆమె కందిస్తూ.

అంతవరకూ పోయిగా నవ్వుతున్న రామారావు ప్రసన్నవదనం కొద్దిగా వల్లబడింది. కన్నులలో కాంతి సన్నగిల్లింది. మనస్సు వికలమైంది.గుండె దడదడలాడడం మొదలుపెట్టింది.

ఉత్తరం మౌనంగా చదువుతూ లేచి కూర్చుని భర్త ముఖం వైపు చూస్తూ "ఇందులో ఏదో అన్యాయం ఉంది. మావగా రెప్పుడూ అప్పు చేసే వారు కారే! అసలు ఆయనకు అప్పు మాట చెపితే గిట్టేది కాదే! ఇంట్లో ఉప్పు నిండుకున్నా అర్ధరాత్రివేళ కూడా కొట్టు వదిలి వెళ్ళి తెచ్చేవారు. అంతేకాని ఆఖరికి మీ అత్తయ్య గారింటికి కూడా అప్పుకు వెళ్ళనిచ్చేవారు కారు." అని మళ్ళీ ఉత్తరంలోకి దృష్టి పోనిచ్చింది.

"కొందరు అలానే సాగిస్తారు జీవితాలు. తాము చేసిన పనులలో లాభ నష్టాలను భరించి, అటువంటి నష్టాలు ఇతరులు అనుభవించడం యిష్టం లేక హితబోధలు చేస్తారు" అని కన్ను లరమోడ్చాడు.

"వెధవ మూడువందలకోసం దావా చేస్తాడా యీ పెద్దమనిషి" అని చేతులో ఉన్న ఉత్తరం పలిసి నేలకు కొట్టింది కోపంగా.

"అంత వెధవ మూడు వందలు అవసరమయే కదా అప్పు తెచ్చారు? అయినా నీ కోపమంతా ఆ ప్రాణంలేని కాగితంమీద చూపిస్తావేం?" అని నవ్వాడు.

ఆ నవ్వులో నవ్వు లేదు. లేకపోగా ఏదో బాధ ధ్వనిస్తున్నది.

"అసలు కాగితాలకున్న ప్రాణం మనుషులకు లేదు. మనుషులు పోయినా కాగితాల ప్రాణం పోదు. డబ్బు తీసుకున్న మావగారు పోయి ఏడాది దాటింది. ఇచ్చిన ఈ రామచంద్రయ్య పోయి ఆరు నెలలయింది. అయినా ఈ కాగితం ప్రాణం యింకా మిగిలిఉంది" అంది బాధతో.

"పురాకృతం" అని అప్రయత్నంగా లేచాడు.

"ఎందుకు లేస్తున్నారు?"

"రేపు ఉదయం ఈ సొమ్ము కట్టాలి కదా?"

"అందుకని..."

"ఎవరన్నా దాత.."

గాయత్రి పి.

మైసూరు రాజు భవనం ఫోటో—షి. ఖుషీవర్ (హైదరాబాదు)

కులపాలిక

"వందలు ధర్మంచేసే దాతలున్న కాలమా యిది? శిబి, దధీచి, మాంధాత, బలి, కర్ణుడూ అందరూ పురాణాల్లో కథలుగా మిగిలిపోయారు."

"ధర్మదాతలు కాదు, ఋణదాతలు."

"మన కేముందని యిస్తారు?"

"అదేమిటి.. దగ్గర దగ్గర రెండు వందలు ఖరీదు చేసే ఉద్యోగం ఉంది. అయిదారు వేల విలువగల ఇల్లు ఉంది."

"ఉద్యోగానికి అప్పు లివ్వరు. ఇల్లు తనఖా పెట్టాలి."

"తనఖా" అని వెనక్కు వచ్చి కుర్చీలో వాలి, అరచేతిలో సుదురు బిగించుకున్నాడు.

"వద్దు, వద్దు..అప్పూ వద్దు తనఖా వద్దు" అంటూ మెడలోని చంద్రహారం సరిజేసుకుంది.

2

"అప్పటికింకా నువ్వు మాయింటి కోడలుగా రాలేదు. అసలు ఆ యిల్లూ నువ్వు ఎరగవు. ఈనాడు ఈ నోటీ సిచ్చిన వెంకటప్పయ్య మేన మామ...." అని ఆపి, పొంగుతున్న దుఃఖం దిగమ్రింగి "ఆయన పేరు...పే రెందుకులే.... ఆయనదగ్గర మా నాన్న ఓ వెయ్యి రూపాయలు అప్పుతెచ్చాడు. అప్పుడు చెల్లి పెళ్ళి. ఆ పెళ్ళి చేసేస్తే యింక తన బాధ్యత ఏమీ లేదని, అప్పుడు నిర్విచారంగా ఈ అప్పు తీర్చగలనని అనుకున్నాడు. అది తీర లేదు. ఆ అప్పు క్రింద మా మండువా యిల్లు వదిలి వచ్చేశాం.." అని కళ్ళు తుడుచుకున్నాడు.

పద్మావతి గుండె జివ్వున లాగింది. కన్నులు గిర్రున తిరిగాయి. భర్త ముఖంలోకి చూచే సరికి ఆమె కన్నుల నీరు బొట బొట రాలింది.

"ఆ తరువాత ఆ ఊరువదిలి యిక్కడకు వచ్చిన మరునాడే, యిదే స్థలంలో ఓ పర్ణశాల వేశాడు నాన్న.

"నా కప్పుడు పదహారో యేడు. స్కూల్ ఫైనల్ పరీక్షకు చదువుతున్నాను. ఫీజు కట్ట వలసిన రోజులు దగ్గరకు వచ్చాయి.

"నాన్న మంచితనంవల్ల, పుణ్యంవల్ల ఏదో గ్రాస వాసోదైన్యం లేకుండా సాగేదే తప్ప నిలవ అనేది లేదు. ఆమాట ఎప్పుడూ ఎరగం. ఎంత వస్తే అంత సరిపెట్టుకోవడమే. అప్పుడే పెద్ద అక్క పురిటికి వచ్చింది. నాన్న ఎవరిదగ్గరకూ వెళ్ళి 'దేహి' అని అడగడం ఎరగడు. కలవారి దగ్గరకు వెళ్ళి చెయ్యి జాపితే మన 'లేమి' బయటపడుతుందే కానీ వారి చేతులోంచి ఏమీ ఊడిపడదనేవాడు....

"ఆరోజున....." అని భారంగా నిట్టూర్చి మరో గుక్క దుఃఖం మింగాడు.

పద్మావతి బొమ్మలా కూర్చుని ఆలకిస్తున్నది. "చెప్పండి.... వదినగారు పురిటికి వచ్చారు. మీ పరీక్షకు ఫీజుకట్టాలి. ఆరోజున..."

"అ దెందుకు లే" అని కన్నులు ఒత్తుకుని, "నేనూ, తమ్ముడూ ఇటుక లందిస్తూంటే నాన్న కూడా చమట ఓడ్చి యీ యిల్లు కట్టాడు. ఆ విషయం నీకూ గుర్తుంది. ఔను.. నువ్వు కూడా మట్టితడపడానికి నీళ్ళబిందెలు మోశావు.

"ఇప్పుడిది తనఖా పెట్టాలి... నాన్నకు తెలుస్తుందా...తన కొడుకింత అప్రయోజకుడవు తాడని...." అని సుదురుమీద చెయ్యి వేసుకున్నాడు.

రెండు క్షణాలపాటు పద్మావతి కన్నులు అంధత్వంతో ఉండిపోయాయి. ఊపిరికూడా పీల్చలేదు. ఉత్తి చందనపు బొమ్మలా కూర్చుంది.

ఒక్కసారి ఇంటివైపు చూసి మళ్ళీ పందిరి దగ్గరకు చేదేసరికి అతనిగుండె బావురుమంది.

తన పెద్దకూతురు పుట్టిన రోజున ఈ మల్లె మొగ్గ తొడిగింది. ఇప్పు డిది కూడా తనది కాదు.

ఎదురుగా పందిరి దగ్గరగా ఎగిరే సీతాకోక చిలుక వెళ్ళి మంచానికి కొద్దియెడంలో ఉన్న దేవకాంచనం కొమ్మలమధ్య సాలెగూడులో యిరుక్కుంది.

చటుక్కున పద్మావతి లేచి దాన్ని విడిపిద్దామనుకుంటుండగానే అది రెక్కలు జాడించి తుర్రుమంది.

పద్మావతి గుండె నిబ్బరపడింది.

ఆమె ముఖం పైట చెంగుతో ఒత్తుకుని మెడలోంచి చంద్రహారం తీసి, భర్తచేతి కందిస్తూ "ఇది తీసెయ్యండి. నాకూ బరువుగా ఉంది" అన్నది. ఆమె గొంతులో విషాదం ఉండలు చుట్టుకుంటున్నది.

"పద్మా!" అనగలిగాడు స్థాణువులా నిలబడ్డ రామారావు, తన గుండెలమీద బుగ్గ ఆనించి శూన్యంలోకి చూస్తూన్న పద్మావతి తల నిమురుతూ.

"ఆ రోజున..పరీక్ష ఫీజుకోసం అమ్మకూడా యింతే చేసింది. పుట్టింటివారు పెట్టిన నగల్లో మిగిలిన రెండు జతలగాజులూ తీసి యిచ్చేసింది.." అంటూండగా అతని కన్నులనుండి రెండు వేడి బిందువులు ఆమె పాపిడిలో టపటప రాలాయి.

"ఏవిటి మీరు మరీ ఆడపిల్ల అవుతున్నారు. వెళ్ళిరండి. పొద్దుగూకిన ట్లుంది. సంగీతం పాఠానికి వెళ్ళిన కళ్యాణి వస్తూ ఉంటుంది. మనిద్దరినీ ఈ స్థితిలో చూస్తే అది మరీ భయపడిపోతుంది. మీరు వెళ్ళిరండి."

పద్మావతి తన చెంగుతో అతని ముఖం ఒత్తి, రేగిన జుట్టు సరిచేసి, వెన్నుమీద రాస్తూ సాగనంపింది. ★